కథ

# రోజా

''అటు వెళుతున్నాడ చూడు'' వేలు చూపించాడు సుబ్బారావు.

ఆవైపు చూశాను.

చాలా మంది ఉన్నారక్కడ.

''ఎవరు?'' అడిగాను.

''అదిగో ఎర్రచారల షర్టు వేసుకున్నాడు చూశావా?''

''చూశాను''

''అతని పేరు వెంకట్రావు, మన ఆఫీసే''

''అవును. అప్పుడప్పుడు కనిపిస్తుంటాడు.''

''అతనంత హడావిడిగా ఎక్కడికి వెళ్తున్నాడో తెలుసా?''

విచిత్రంగా అన్పించింది ఆప్రశ్న. ''నాకెలా తెలుస్తుంది?''

''అతనంత అర్జంటుగా వెళ్తోంది అతని భార్య ఆఫీసుకి''

''దాన్లో వింత ఏముంది?'' ముగ్గా అడిగాను.

''అతనికి తెగని అనుమానం. ఆమె ఆఫీసుకి వెళ్తోంది సర్‌ప్రయిజ్ ఇన్‌స్పెక్షన్‌కి''.

ఎదలో కలుక్కుమంది. ''నిజమా''

''అయ్యో కొత్తగా వచ్చావు. నీకు తెలియదు. ఆఫీసులో అందరికీ తెలుసు. ఇలా హఠాత్తుగా వెళ్తాడు. ఆమె ఎవరితోనైనా మాట్లాడుతూ కనిపిస్తే చాలు. ప్రాణం తోడేస్తాడు? వాడితో అంతగా నవ్వుతూ మాట్లాడాలా? వాడేమన్నాడు' నీకు వాడంటే మనసుంది. వాడితోనే పో. నాతో ఉంటూ వాడి గురించి ఊహిస్తున్నావు. అబ్బబ్బ పైకి ఎంత మంచిగా కనిపిస్తాడో, భార్య విషయం వచ్చేసరికి అంత దుష్టడనుకో'' ఉత్సాహంగా చెప్తున్నాడు సుబ్బారావు.

నిట్టూర్చాను.

'అనుమానం' గురించి ఎక్కడ విన్నా నా మనసు బాధతో నిండిపోతుంది. ఊహ మనిషికి భగవంతుడిచ్చిన గొప్పవరం. కానీ దాన్ని మించిన ఘోరమైన శాపం కూడా లేదనిపిస్తుంది. ఎందుకంటే, అనుమాన బీజానికి నీరు పోసి వృక్షాన్ని చేసేది 'ఊహ' కాబట్టి.

''రోజూ భార్యను ఇంటికి తీసుకవెళుతూ దారిలోనే- ఆఫీసులో ఎవరెవరు ఏమన్నారు. ఎంత సేపు మాట్లాడేరు పూసగుచ్చినట్టు అడుగుతాడు. వాడెందుకలా మాట్లాడేడు? వాడికంత చనువు ఎందుకిచ్చావు? అని వేధిస్తాడు. ఆపై వాళ్ల మాటల్లో గూఢార్థాలు, ఆ మాటల వెనుక వున్న వక్రదృష్టి సర్వం వివరించి చంపుతాడట. వాడి దృష్టిలో తనది తప్ప మిగతా వాళ్లది కలుషితమే'' చెప్తూ పోతున్నాడు సుబ్బారావు

నాకింక వినాలనిపించలేదు.

''పనుంది'' అంటూ అక్కడ నుంచి వెళ్ళిపోయాను. కానీ సుబ్బారావు చెబుతున్న విషయాలు మాత్రం నన్ను వెంటాడుతూనే వున్నాయి

మరునటి రోజు వెంకట్రావు ఎదురుపడ్డప్పుడు పలకరింపుగా నవ్వాను. ముందు బెదిరినట్టు కనబడ్డాడు. తరువాత 'హలో' అని వెళ్ళిపోయాడు.

ఆరోజు నుంచీ వెంకట్రావుని పరిశీలించటం ఆరంభించాను.

అతను ఆఫీసులో ఎవ్వరితో ఎక్కువగా కలవడు అనేకన్నా అతనితో ఎవ్వరూ ఎక్కువగా మాట్లాడరు అన్నది నిజం. ఎవరితోనైనా మాట్లాడాల్సి వస్తే పొడిపొడిగా మాట్లాడతాడు. ఆడవాళ్లతో మాట్లాడాల్సి వచ్చినపుడు తలవంచుకుని రెండు ముక్కలు మాట్లాడి ఎవరో తరుముతున్నట్టు పరుగెత్తిపోతాడు. కానీ, ఆఫీసులో ఎవరైనా ఆడా, మగా మాట్లాడుతూంటే మాత్రం, వాళ్ల వంక దొంగ చూపులు చూస్తాడు. వాళ్లు తనని గమనించే అవకాశం లేనప్పుడు కన్నార్పకుండా తీక్షణంగా చూస్తాడు. బహుశా తన భార్య ఇతరులతో మాట్లాడటాన్ని ఊహిస్తున్నాడేమో! అప్పుడతని కళ్ళల్లో వెర్రితనం స్పష్టంగా కనిపిస్తుంది.

వెంకట్రావు గురించి సుబ్బారావు చెప్పిన దాన్లో అబద్ధం ఏమీ లేదని నాకు నమ్మకం కలిగింది.

ఒకరోజు అనుకోకుండా వెంకట్రావుతో పరిచయం అయింది.

ఆ రోజు నేను లంచ్ తెచ్చుకోలేదు.

హోటల్లో వెంకట్రావు కనిపించాడు.

''లంచ్ తెచ్చుకోలేదా?'' అడిగాను, అతని ఎదురుగా కూర్చుంటూ.

''లేదు. తన ఒంట్లో బాగాలేదు. మీరు?'' ప్రశ్నించాడు.

''నాకు లంచ్ కట్టిచ్చే వారెవరూ లేరు. నాకూ నా భార్యకూ మధ్య విడాకుల గొడవ నడుస్తోంది''

నిజం నుంచి పారిపోవటం నాకు అలవాటు లేదు.

ఒక్క క్షణం బిత్తరపోయినట్టు చూశాడు. తరువాత తలవంచుకుని గబగబా తినటం ఆరంభించాడు.

భోజనం అయి, బయటకు వస్తుంటే 'సారీ' అన్నాడు.

తరువాత నుంచీ అతనే నన్ను పలకరించటం ఆరంభించాడు. నెమ్మదిగా మామధ్య మైత్రి పెరగసాగింది.

పరిచయం పెరుగుతున్న కొద్దీ నాకు వెంకట్రావు మరో రకంగా కనబడసాగాడు.

వెంకట్రావు చాలా తెలివైనవాడు. అనేక విషయాల గురించి లోతుగా చర్చించగలడు.

''నేను చదివినన్ని పుస్తకాలు ఎవరూ చదివి ఉండర''న్న నా అహం వెంకట్రావు వల్ల దెబ్బతిన్నది. నేను జేమ్స్ జోన్స్ నవల 'ఫ్రమ్ హియర్ టు ఎటర్నిటీ' గురించి చెప్తే అతను 'సమ్‌కేమ్ రన్నింగ్' గురించి చెప్పాడు. ఆ నవల పేరు నేను అంతవరకూ వినలేదు.

నాకు వెంకట్రావంటే గౌరవం పెరగసాగింది. కానీ ఇంత తెలివి, విజ్ఞానం వున్నవాడు, విషయాలను లోతుగా విశ్లేషించగలవాడు, భార్య విషయంలో అలా ప్రవర్తించటం ఎలా సాధ్యం? ఔన్నత్యాన్ని వెన్నంటి సంకుచితత్వం ఉండటం సాధ్యమా? దీపం క్రింద నీడ ఉండటమంటే ఇదేనా? ఆ రోజు నా 'మూడ్' బాగా లేదు. విడాకులు మంజూరైన రోజది.

''ఏమిటలా ఉన్నారు?'' అడిగాడు వెంకట్రావు.

చెప్పాను.


''విడాకులకు కారణం... ఎవరితోనైనా..?'' భయం భయంగా అడిగాడు వెంకట్రావు.

''అనుమానం'' ముక్తసరిగా చెప్పాను.

నావంక పరిశీలనగా చూశాడు.

''మీరు మీ భార్యని అనుమానించారా?''

నవ్వాను. ''లేదు. తనకే తెగని అనుమానం. పొద్దున్న లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకూ తన ఎదురుగానే ఉన్నా నేనెవరితోనో తిరుగుతున్నట్టు ఊహించి చంపేసేది. హఠాత్తుగా ఆఫీసుకి వచ్చేది. ఆ సమయానికి నేనెవరితోనైనా మాట్లాడుతుంటే వారికీ నాకూ సంబంధం అంటగట్టి ఆఫీసులోనే నానా అల్లరి చేసేది. ఉద్యోగం మానేయమని వేధించేది. ఆమెతో బయటకు వెళ్ళాలన్నా ప్రాణాంతకమే. ఆ అమ్మాయి అందంగా ఉంది కదా! అంటుంది. 'ఉంది' అంటే ఒక బాధ. 'లేదు. చూడలేదంటే' అబద్ధం. నాకు భయపడి నిజం చెప్పటం లేదు' అని గొడవ. లేకపోతే 'ఆమెని కాకపోతే, ఇంకెవరిని చూస్తున్నారు?' అని చంపేది. భరించలేక విడాకులిచ్చేశాను. ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వచ్చేశాను.



వెంకట్రావు జాలిగా చూశాడు.

''పిల్లలు?''

''ఇద్దరు. అబ్బాయి, అమ్మాయి. ప్రస్తుతం అన్నయ్య దగ్గర ఉంటున్నారు.''

''అనుమానం అనేది ఒక మానసిక వ్యాధి. అది వ్యక్తులలోని అభద్రతా భావానికి నిదర్శనం. వ్యక్తిలోని ఆత్మన్యూనతా భావానికి ఇది మరొక రూపు. తనవారు తనని మోసం చేస్తారు. తనని వదలి వెళ్లిపోతారన్న అకారణ భయం అనుమానం రూపంలో మనిషిని వేధిస్తుంది. మిగతా విషయాల్లో ఎంత వివేచన చూపినా, కొన్ని విషయాల్లో విచక్షణారహితంగా ప్రవర్తిస్తారు. పెద్ద వస్తాదు బొద్దింక అంటే భయపడటం లాంటిది ఇది. నిజానికి అది అనుమానం కూడా కాదు. కానీ ఆ సమయంలో తమ వేదనను ఆ రూపంలో వెళ్లగ్రక్కేస్తారు. సైకియాట్రిస్టు దగ్గరకు తీసుకు వెళ్లాల్సింది. ఇప్పుడేం చేస్తోంది?''

వెంకట్రావు వైపు పరిశీలనగా చూశాను. ఇతను నన్ను అనుమానిస్తున్నాడా? తన ప్రవర్తనను సమర్థించుకుంటున్నాడా?

''పిచ్చాసుపత్రిలో'' కసిగా చెప్పాను.

''అయ్యో పాపం'' అన్నాడు.

''మీకూ అనుమానమట కదా!'' నోటి వరకూ వచ్చింది. కానీ పైకి అనలేదు.

ఇద్దరం వెళ్లిపోయేటపుడు అన్నాడు–

''రేపు పాప పుట్టినరోజు. పెద్ద పార్టీ ఏమీ లేదు. వీలయితే రండి''

''అలాగే'' అన్నాను.

ఆ విషయం విని సుబ్బారావు ఆశ్చర్యపోయాడు.

''ఎవ్వరినీ చచ్చినా ఇంటికి పిలవడు. తప్పకుండా వెళ్ళు. వాడి భార్య అందంగా ఉంటుందంటారు'' కన్నుకొట్టి అన్నాడు సుబ్బారావు.

ఇటువంటి వాళ్లను చూసే వెంకట్రావు లాంటి వాళ్లకు మనుషుల మీద నమ్మకం పోయి వుంటుంది అనుకున్నాను.

మరుసటి రోజు వెంకట్రావు ఇంటికి వెళ్లాను. ఇల్లు సులభంగానే దొరికింది. బెల్ నొక్కాను. అతని భార్య తలుపు తీసింది.

ఆమె నాకు తెలుసు!

మా కాలేజీలోనే చదివేది. అసలు పేరు తెలియదు కానీ అందరం 'రజని' అని నిక్‌నేమ్‌తో పిలిచేవారం. అప్పుడు వచ్చే టీవీ సీరియల్ 'రజని'లా, అన్యాయం కనిపిస్తే చాలు విరుచుకుపడేది. మేమంతా ఆమె అంటే భయపడి చచ్చేవాళ్లం. ఈమేనా వెంకట్రావు భార్య?

''వెంకట్రావుగారి ఇల్లు ఇదేనా?'' అనుమానం తీరేందుకు అడిగాను.

''ఆయన ఇప్పుడే బయటకు వెళ్లారు''

''పాప పుట్టిన రోజని...''

''మీరు ఆయన కొలీగ్ కదా. మీరొస్తే కూచోపెట్టమని చెప్పారు. ఇప్పుడే వచ్చేస్తారు''

సంశయిస్తూ లోపలకు వెళ్లి కూచున్నాను. మంచి నీళ్లు తెచ్చిచ్చింది.

''మీరు భగవాన్ కాలేజీలో చదివారు కదా?''

''మీకెలా తెలుసు?'' ఆశ్చర్యపోయింది.

''నేను మీకు జూనియర్ని''

''అలాగా'' అని కాస్సేపు వారి గురించి, మీరి గురించి అడిగింది. గతం గురించి మాట్లాడటం వల్ల కాబోలు మా ఇద్దరి మధ్య ఆప్యాయత నెలకొన్నట్టు అనిపించింది. చివరికి ఉండబట్టలేక అన్నాను. ''కాలేజీలో మిమ్మల్ని 'రజనీ' అని పిలిచేవాళ్లం''

నవ్వింది ''తెలుసు''

''వెంకట్రావు అనుమానపు మనిషి అని, మిమ్మల్ని నానా బాధలు పెడుతున్నాడనీ అందరూ అనుకుంటున్నారు. మీరెలా భరిస్తున్నారు?''

నావైపు చూసింది. ''నీకెందుకు నోరు మూసుకుపో'' అంటుందనుకున్నాను. కానీ ఆమె కళ్లల్లో కదలిన తడిపొరను చూస్తే, ఈమె సాటి మనిషితో మనసు విప్పి మాట్లాడేందుకు తపిస్తోందని అర్థమయింది.

అందుకే ఆమె మాట్లాడుతూంటే నాకు ఆశ్చర్యం అనిపించలేదు. ''ప్రపంచంలో ఎన్నో భయంకరమైన విషయాలున్నాయి. వాటిని తలచుకుంటే ఇదొక బాధ అనిపించటం లేదు'' వింతగా చూశాను ఆమె వైపు.

''ఆయన చాలా తెలివైనవారు. నన్నెంతో ప్రేమగా

**కస్తూరి మురళీకృష్ణ**

# ప్రత్యేకంగా ఉండటం ఎలా?

కొంతమంది వ్యక్తులు అందరిలోనూ ప్రత్యేకంగా వుంటారు. అందరి అభిమానాన్ని పొందుతుంటారు. కారణం- అందంగా వుండటమో, హోదా వుండటమో కాకపోవచ్చు. కానీ ఆడ, మగ అన్న భేదం లేకుండా ఆ వ్యక్తి అందరి ప్రశంసలనూ పొందుతుంటాడు. ఎందుకు? ఇతరులను సమ్మోహితం చేసే అతని అందమైన వ్యక్తిత్వమే దానికి కారణం. అందమైన వ్యక్తిత్వం మనిషికే ఒక ప్రత్యేకమైన అందాన్ని ఇస్తుందని, అందరూ గుర్తించలేని విషయం.

ఒక వ్యక్తి ఇతరులకు ఎందుకు నచ్చుతాడు? ఎలా అతను ఇతరులను ఆకర్షించగలిగిన బలమైన శక్తిని పొందాడు? ఈ విషయాలను గురించి మనం తెలుసుకోవడానికి ప్రయత్నిస్తే...అసలు వ్యక్తిత్వం అంటే ఏమిటో తెలుస్తుంది. ఎదుటి వారి అభిప్రాయాలను, హక్కులను గౌరవించడం, మంచి పన్లు చేసిన వారిని ప్రశంసించడం, ప్రోత్సహించడం, ఎదుటి వారిలో వున్న యోగ్యతను గుర్తించి ఆ విషయాన్ని వారికి నిస్సంకోచంగా తెలియచేయడం, తన అభిప్రాయాలతో, తన కోరికలతో ఏకీభవించని ఇతరుల అభిప్రాయాలనూ, కోరికలను నవ్వుతూ మన్నించడం మొదలైనవన్నీ చక్కని వ్యక్తిత్వంలోని అంశాలే.

ఈ అంశాలన్నింటినీ సాధించేందుకు పెద్ద కష్టపడనక్కర్లేదు. మనం కూడా ఇతరుల దృష్టిలో ప్రత్యేకతను సాధించవచ్చు. మన గొప్పతనాన్ని ప్రదర్శించాలన్న తపనతో కాకుండా, సహజంగా మాట్లాడుతూ, చేయవలసిన పనులు చేస్తూ వుంటే మనం కూడా అందర్నీ ఆకర్షించగలం. ఇతరుల మెప్పు పొందేందుకు అసహజమైన పద్ధతులను అవలంబిస్తే, మన వ్యక్తిత్వానికి ప్రత్యేకత వుండదని గుర్తించి, అప్పుడు మనలో వున్న అసలైన అందమైన వ్యక్తిత్వం మరుగున పడిపోతుంది.

మనం మనంగా వ్యవహరించినప్పుడే బాగా రాణించగలం. ఇతరుల ప్రశంసను పొందగలం. ఇతరులను అనుకరించినప్పుడు మనలో వున్న సగం ఆకర్షణీయతను మనం కోల్పోతాం. మనం ఇతరులను అనుకరించినప్పుడు మన వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి బదులు బలహీన పడతామని తెలుసుకోవాలి. మనం ఒక విశిష్ట వ్యక్తిగా తయారవ్వాలనుకుంటే మనం మనలోని మౌలిక భావాలను పెంచుకోవాలి. జీవితంలో స్వంత ఆదర్శాలకు, సిద్ధాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మన సిద్ధాంతాలపై మనం నిలబడ్డామంటే ఇక మనకు తిరుగులేదన్న మాట. ప్రత్యేకంగా వుండటమంటే ఇదే!

-స్వాతి

చూస్తారు. అదీ స్వచ్ఛమైన ప్రేమ. ...నీ ఇదొక్కటే లోపం'' నిట్టూర్చింది.

''కానీ ప్రతి క్షణం మిమ్మల్ని అనుమా...స్తుంటే ...''

''అలవాటయిపోయింది. ఆయ...కూ తెలుసు ఆయన ఊహలు అర్ధరహితం అని. ...రువాత చాలా బాధపడతారు. ఒక రకమైన వేదన. ...లోచిస్తే నేను ఆయన ఏదో అన్నప్పుడే బాధ పడ...ను. ఆయన ప్రతిక్షణం రంపపుకోత అనుభవిస్తారు. ఎక్కడా స్థిమితంగా ఉండలేరు. నా గురించి ఎం... తెలిసినా ఆ క్షణంలో తనని తాను నియంత్రించుకో...రు. తరువాత క్షమాపణలు వేడుకుంటారు. తప్పు చే... నా తప్పేమీ లేదని దబాయించే వాళ్లకన్నా, చేసిన త...ప్పు ఒప్పుకునే వ్యక్తి ఎన్నో రెట్లు నయం''.

''కానీ...''

అడ్డొచ్చింది...''వదలి వెళ్లి సాధి...నేదేముంది? సమాజం ఎదిగినట్టు పైకి మాటల్లో కని...స్తోంది. కానీ ఏమీ ఎదగలేదు. ఇంకా కుళ్లిపోయి...వి. ఇంతకు ముందు పెళ్ళయిన స్త్రీ అంటే పక్కకు త...ప్పుకునేవారు. ఇప్పుడు 'అనుభవజ్ఞురాలు' అని ఆశపడుతున్నారు'' తలవంచుకున్నాను.

''ఏమో, ఒకవేళ ఆయన మిగతా అన్ని విషయాల్లో ఘోరంగా ఉంటే, మార్గాంతరం లేక తెగతెంపులు చేసుకునేదాన్నేమో. ఆయన మిగతా అన్ని విషయాల్లో బాగానే వుంటారు. అదీగాక ఆయన్ని వదిలివెళ్తే, జీవితాంతం, ఒంటరితనం, ఎదురయ్యే సమస్యలు, అవమానాలు, పాపమీద పడే ప్రభావం... ఇవన్నీ ఆలోచిస్తే పెద్దగీత ముందు చిన్నగీతలా ఇదో పెద్ద కష్టంలా అనిపించటం లేదు. అంతేకాదు, వైవాహిక జీవితం సుఖప్రదం కావాలంటే సహనం ఎంతో అవసరం. వ్యక్తి మంచితనమే కాదు అతని బలహీనతలను కూడా అర్థం చేసుకోవాలి. మంచి వల్ల ఆనందం అనుభవించినట్లే, బలహీనతల పట్ల అవగాహన ప్రదర్శించటం అలవాటు చేసుకోవాలి. బంధాన్ని దృఢతరం చేసుకోవటం వ్యక్తిత్వానికి నిదర్శనం. తెంచుకోవటం సులభం.''

చాలా ...పు నిశ్శబ్దంగా ఉండిపోయాం.

రజని ...వితంతో రాజీ పడిందా? లేక తన స్వభావాన్ననుసరించి, తన పద్ధతిలో పోరాడుతూనే ఉందా?

ఇంతలో నా జీవితం గురించి విశ్లేషణ నాలో ప్రారంభమైంది.

'ఏమో నా భార్యతో నేను మరింత సహనంగా, ప్రేమగా ప్రవర్తించి ఉండాల్సిందేమో!' అంతలో మరో ఆలోచన... రజని స్త్రీ కాబట్టి ఇలా సమాధానపడుతోంది. నేను మగవాడిని కాబట్టి రాజీ పడలేకపోయాను. అంతేనా?

బయట అడుగుల చప్పుడు వినిపించింది. ఆమె లేచి లోపలకు వెళ్లిపోయింది.

''చాలా సేపయిందా వచ్చి?'' లోపలకు వస్తూ అడిగాడు వెంకట్రావు.

''అమ్మా'' అంటూ లోపలకు పరుగెత్తింది పాప.

''ఆలస్యమైందేమ్మా?'' లోపల నుంచి ఆమె అడగటం వినిపించింది.

''మేమెప్పుడో వచ్చాం అమ్మా. గప్‌చుప్‌గా బయట నుంచున్నాం. మీరు మమ్మల్ని గమనించనే లేదు'' పాప చెప్తోంది.

నేను వెంకట్రావు వైపు చూశాను.

వెంకట్రావు ఏమీ విననట్టే ఓ పుస్తకం తీసి తిరగేస్తూ ''మదాం బవరీ' చదివారా?'' అనడిగాడు.

నేనేదో సమాధానం ఇచ్చాను. అవకాశం దొరకగానే బయటపడ్డాను.

కానీ నా మనసులో ఆమె మాటలే మెదులుతున్నాయి. మనుషుల బలహీనతలు, మానవ సంబంధాల గురించిన ఆలోచనలు నన్ను పట్టిపీడిస్తున్నాయి.

వెంకట్రావు చాలా సేపటి క్రితమే వచ్చి బయట నుంచుని మా మాటలు విన్నాడా?

ఆ తరువాత జరిగేది ఊహించాలంటే భయం వేసింది. భద్రతా భావం కోసం మనిషి ఎన్ని బాధలతోనయినా రాజీ పడతాడా?

అయితే వెంకట్రావు మా మాటలు విన్నాడో లేదో తెలుసుకునే అవకాశం నాకు చిక్కలేదు.

మరుసటి రోజు నుంచీ వెంకట్రావు నాతో మాట్లాడటం మానేశాడు.

★

